క్లుప్తంగా

పరిశీలన



వర్ధన్నపేట : మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం మండల వ్యవసాయాధికారి రాంనర్సయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో వరితో పాటు మొక్కజొన్న పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయడానికి దళారుల నుంచి కాపాడడానికి, అకాల వర్షాల వల్ల రైతుల నుండి అందినకాడికి దండుకునే అవకాశం లేకుండా ఈ కొనుగోలు కేంద్రాలు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు.

అన్నదానం



గీసుకొండ : మండలంలోని కొనాయమాకుల సమీపంలోగల పంచముఖ అంజనేయస్వామి ఆలయంలో గీసుకొండ, సంగెం మండలాలకు చెందిన హనుమాన్ దీక్షా స్వాములకు మంగళవారం కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి సొంత ఖర్చుతో అన్నదానం(బిక్ష) చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి అనుగ్రహం ఎక్కడ ఉంటే అక్కడ విజయం సిద్ధిస్తుందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎంపీపీ సౌజన్య, జిల్లా నాయకులు కొమురారెడ్డి, గీసుకొండ, సంగెం మండలాల నాయకులు మాధవరెడ్డి, పార్వతి, నాగారం స్వామి, కూస రమేష్, కరుణాకర్, వజ్ర రాజు, ఎంపీటీసీ భిక్షపతి ఆకుల రుద్రప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఘనంగా చందన పూజ



నల్లబెల్లి : మండలంలోని రంగాపురంలో హనుమాన్ దేవాలయంలో దీక్షాపరులు మంగళవారం ఘనంగా చందన పూజ నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాలెపు రాజేశ్వర్‌రావు, శోభారాణి దంపతులు, సర్పంచ్ చీకటి ప్రకాష్, ఎంపీటీసీ పాలెపు రవీందర్ రావు, గొనే రాంబాబు, నాయకులు రామ్మూర్తి, సమ్మయ్య నాయక్, భక్తులు పాల్గొన్నారు.

సన్మానం



గీసుకొండ : బలగం సినిమాలో పాట పాడిన కళాకారులు మొగిలయ్య–కొమురమ్మ దంపతులను గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో స్థానికులు మంగళవారం సన్మానించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు నమిండ్ల చిన్నస్వామి, ల్యాదల్ల బాలు, జన్ను రేణుక, పోలెపాక సుమన్‌లు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, సిని నిర్మాత మొగిలయ్య కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు.

గోడు పట్టించుకునేదెవరు?

వర్ధన్నపేట : రైతులకు ఉపయోగమయ్యే నీటిని వృథాగా వదిలి పెడుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారు. సోమవారం 'సాక్షి' తో నీటిపారుదల శాఖ ఈఈ అంజనేయులు మాట్లాడి నీరు వృథా పోనివ్వం.. నీటి వృథాను అరికడతామని అన్నారు. అయితే మంగళవారం ఆయన ఏ నాయకుడి ఒత్తిడి వల్ల వెనకంజ వేశారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కమిటీ ఏర్పాటు



రాయపర్తి : మండలంలోని దుబ్బతండాలో బాలల పరిరక్షణ కమిటీని మంగళవారం ఏర్పాటు చేసినట్లు చైల్డ్‌లైన్ మండల కోఆర్డినేటర్ మమత తెలిపారు. గ్రామంలో బాలలకు జరిగే అన్యాయాలను ఫ్రెండ్లీ కమిటీ దృష్టికి తీసుకువచ్చి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 ఏళ్లలోపు ఉన్న బాలబాలికల రక్షణ అందరి బాధ్యత అన్నారు. బాలల పరిరక్షణ కమిటీ సమావేశం ప్రతి నెలా మొదటి శనివారం నిర్వహించేలా నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేదావత్ కమలవెంకన్న, పంచాయతీ కార్యదర్శి కార్తీక్, ఎం హరీష్, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎల్.రాజేశ్వరీ, 981/1000 | దీపిక, 965 | జాహ్నవి, 484/500 | శ్రావణి, 459 | కార్తీక్, 973/1000 | విష్ణు, 917 | శభన నందిత, 913 | కందిక రితిక, 985 | పూజిత, 464/500



సౌజన్య,986 | బి.రోజా, 959/1000 | హారిక, 940 | బానోత్ రమ్య, 874 | రమావత్ వినోద్ 464 | కావలి ప్రశాంత్, 464 | మనీష, 960/1000 | వెంకటేష్, 425/500 | లక్ష్మి, 438/500

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

రాయపర్తి: ఇంటర్‌లో ప్రైవేట్‌కు ధీటుగా మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉన్నత ఫలితాలను సాధించినట్లు ప్రిన్సిపాల్ జయకుమారి తెలిపారు.

పర్వతగిరి: ఇంటర్ ఫలితాల్లో మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో వెయ్యి మార్కులకు బి.శిరీష 981మార్కులు, పి.అనూష 972, బీపీసీ విభాగంలో ఎస్.అస్మిత 976, బి.స్వాతి 974, సీహెచ్.వైష్ణవి 973, సీఈసీ విభాగంలో ఎ.అఖిల 950, ఎం.త్రివేణి 927, ఆర్.పల్లవి 921మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను సీహెచ్.మనీష 448 మార్కులు, ఎస్.అశ్విత 440, డి.శ్రీహిత 431, బీపీసీ విభాగంలో 440మార్కులకు పి.వైష్ణవి 423, కె.అక్షయ 403, కె.నవ్య 392, సీఈసీ విభాగంలో 500మార్కులు ఎం.అక్షయ 425, జె.సంజీత 386 మార్కులు సాధించారు.



పర్వతగిరి : ఆర్డీఎఫ్ విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నర్సంపేట: నర్సంపేటలోని కాకతీయ గ్రాడ్యూయేట్స్, త్రివేణి జూనియర్ కళాశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. జక్కుల సుస్మిత ఎంపీసీ విభాగంలో 987మార్కులతో రాష్ట్రస్థాయిలో నాల్గో, జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించింది. బైపీసీ విభాగంగా ఎస్.ప్రియదర్శిని 984మార్కులతో రాష్ట్రస్థాయిలో 8వ స్థానం, జిల్లాలో మొదటి స్థానం, సీఈసీ విభాగంలో బి.లెనిన్ 956మార్కులతో జిల్లాలో మొదటి స్థానం సాధించారు. వీరితో పాటు ఎంపీసీ, బైపీసీ విభాగంలో జె.రిక్విత, ఎల్.శైలజ, పసునూరి రోహిత 981ర్కులు సాధించారు. మొదటి సంవత్సరంలో రుస్కార్ తస్విత 479మార్కులతో రాష్ట్రస్థాయిలో 5వ స్థాణం, జిల్లాలో మొదటి స్థానం, ఎండి.సుస్రత్ 473మార్కులతో జిల్లాలో 2వ స్థానం, డి.శ్రీధర్ 461, ఇ.హరికృష్ణ 432మార్కులు, 420మార్కులతో 34మంది విద్యార్థులు సాధించారు.

నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలోని ద్వారకపేటలో బాలుర జూనియర్ కళాశాలలో ఎంపీసీలో నందగిరి కార్తీక్ 973, బైపీసీలో మాదాసి శభన నందిత 913, సీఈసీలో ముదురుకోళ్ల విఘ్నేష్ 854, హెచ్‌ఈసీ కల్వచర్ల విష్ణు 917 మార్కులు సాధించారు. బాలికల జూనియర్ కళాశాలలో బైపీసీలో 970, సీహెచ్ హేమ 931, సీఈసీ గౌతమి 862, హెచ్‌ఈసీలో సరోజన 563, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ ప్రసన్న 402, బైపీసీ సంధ్య 338, వాసం కల్యాణి 333, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో జే.విష్ణు 956/1000, మొదటి సంవతజినరంలో బి. రంజిత్ 445/500, తెలంగాణ మైనార్టీ గురుకుల కళాశాలకు చెందిన బైపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థి గీతాంజలి 976/1000, ఎంపీసీ విద్యార్థి షేక్ రేహానా 967/1000, మొదటి సంవత్సరం ఎంపీసీలో ఎండీ జహీర460/, ఆరీఫా 455, బైపీసీలో షభానా 434 మార్కులు సాధించారు.

నెక్కొండ: టీఎస్ ఆర్‌ఎస్ స్కూల్/జూనియర్ కళాశాల (బాలిక) విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్ మంగళవారం తెలిపారు. దేవులపల్లి పూజిత, కొత్త సౌమ్య, కోడం తేజశ్వి ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీలో 470 మార్కులకుగానూ 464 మార్కులు సాధించారన్నారు. అలాగే బైపీసీలో లన్న శృతి, 440 మార్కులకుగాను 434,అలాగే పోతురాజు రమ్యశ్రీ 333, ఎం అఖిల 331 మార్కులు సాధించారని ఆఆయన పేర్కొన్నారు. అలాగే ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో 1000 మార్కులకు గాను చుక్క క్లోసినా 990, జన్ను సౌజన్య 986, డి. కీర్తన, నైనబోయిన శ్రీజలు 984 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో కంది రితిక 985, బండా సాత్విక 983, వి. గాయత్రి 982 సాధించారని ఆయన తెలిపారు.

చెన్నారావుపేటలో..

చెన్నారావుపేట: అమీనాబాద్ మోడల్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో పూజారి మనీష 960, కందికొండ నవ్య 952, రాగి షాలిని 892 మార్కులు, ఎంపీసీ విభాగంలో ముగులోజు ధరణి 940, ధారావత్ మౌనిక 881, మేర్గు శృతి 878, జర్పుల అంజలి 857 మార్కులు సాధించారు. బుర్రి రాంప్రకాష్, సీఈసీలో బుర్రి రాంప్రకాష్ 916, తుమ్మ హర్షిత 834 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపీసీ విభాగంలో గుగులతో పావని 416, జర్పుల సునీత 407, ఆంగోతు అఖిల 405, ఎంపీసీ విభాగంగలో అన్నెబోయిన శ్రావ్య 412, సీఈసీ విభాగంలో సింగరబోయిన వెంకటేష్ 425, ఆరె శివ 331 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్‌లో కస్తూర్బా విద్యార్థుల ప్రతిభ

మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనభర్చినట్లు ఎస్ఓ జ్యోతి తెలిపారు. సీఈసీలో 16 మంది విద్యార్థులకు 14 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అందులో వి. లక్ష్మీ 438, ప్రియాంక 417, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో 16 మంది విద్యార్థులకు 14 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అందులో బీ. మమత 936, ఆర్ సుష్మిత 931, ఎంపీహెచ్‌డబ్ల్యూ మొదటి సంవత్సరంలో 33 మంది విద్యార్థులకు30 మంది ఉతీతర్ణత సాధించినట్లు తెలిపారు. అందులో జె ప్రసన్న 465, పూజ 461, ద్వితీయ సంవత్సరంలో 30 మంది విద్యార్థులకు 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అందులో శ్రీ వర్ష 959, కె నందు 950 సాధించినట్లు తెలిపారు.

ఖానాపురం: ఖానాపురం మండలం అశోక్‌నగర్‌లోని గిరిజన సైనిక్‌స్కూల్ పరిధిలోని విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 75 మందికి గాను 66 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బుధరావుపేటలోని మోడల్ స్కూల్‌కు చెందిన ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీలో 88 మందికి 62 ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ 93 మందికి 68 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజేందర్ తెలిపారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్యార్థులు ఉత్తమఫలితాలు సాధించినట్లు సాధించినట్లు ప్రిన్సిపాల్ శేషాచారి తెలిపారు.

నల్లబెల్లి: నల్లబెల్లి కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎంపీహెచ్‌డబ్ల్యు ద్వితీయ సంవత్సరంలో ఎల్.రాజేశ్వరీ 98, ఎస్ వైష్ణవి 971, ప్రథమ సంవత్సరంలో ఎస్ జాహ్నవి 484, ఎస్ కావ్య 469 మార్కులు సాధించగా, సీఈసీ ద్వితీయ సంవత్సరంలో దీపిక 965, శృతి 942, ప్రథమ సంవత్సరంలో శ్రావణి 459/500, హేమతల 457/500 మార్కులు సాధించారు.



నర్సంపేట: అభినందిస్తున్న కాకతీయ కళాశాల డైరెక్టర్ ప్రభాకర్‌రెడ్డి



అర్చన, 845/1000 | ఎం.సత్య, 751 | బి.కల్పన, 815 | బి.రజిత, 435/500 | ఎండీ అఖిల్, 406 | ఎండీ జావీద్, 273



ఎల్కుర్తి సృజన, 974/1000 | ఆకుల సాత్విక, 970 | ఇందూరి అంజలి, 963 | సింధూశ్రీ, 948 | జాటోత్ సాహితి, 454/500 | నీలం అలేఖ్య, 453 | బెజ్జాల శరణశ్రీ, 453 | శశాంక్, 990/1000 | మమత, 936

తండాల అభివృద్ధికి పెద్దపీట

ఎమ్మెల్యే అరూరి రమేశ్

వరంగల్ (పర్వతగిరి) : తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి వాటి అభివృద్ధికి కృషి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. ఈ మేరకు మండలంలోని హట్యతండాలో రూ.20లక్షల ఐటీడీఏ నిధులతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ తండాలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైయినేజీలు, మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి తాగు నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లూనావత్ కమలపంతులు, జెడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రాజ్యాంగ గ్రంథాన్ని అందించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నర్సంపేట : భారత పౌరులకు రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తహసీల్దార్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని నడిపిస్తున్నది భారత రాజ్యాంగమని, అలాంటి గ్రంథం పట్ల 90శాతం ప్రజలకు అవగాహన లేకనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విఫలమైపోతుందన్నారు. దీని వల్ల ప్రజా జీవితం అన్ని రంగాలలో అభివృద్ధి చెందలేక అథోగతి పాలవుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు సంగాల శివకృష్ణ, కళ్యాణ్, జీవన్, క్రాంతి, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

కుల సంఘాల భవనాలు నిర్మించాలి

నర్సంపేట : నర్సంపేట పట్టణంలో కుల సంఘాల భవనాలు నిర్మించాలని దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ కల్లెపల్లి ప్రణయ్‌దీప్ డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ గుంటి వీర ప్రకాశ్ అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుల సంఘాల భవనాల నిర్మాణంలో ప్రజలను మభ్యపెట్టి వారి మధ్య చిచ్చు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అందుకు ప్రతి విమర్శగా అధికార పార్టీ నాయకులు పట్టణ అభివృద్ధిని అడ్డుకుంటూ కోర్టులో కేసులు వేస్తూ ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందకుండా చేస్తున్నారని విమర్శలు చేసుకుంటున్నారన్నారు. రాజకీయాలకతీతంగా ప్రజా సంక్షేమానికి ముందుకు రావాలని, కుల సంఘాల భవనాల నిర్మాణంలో భాగస్వాములు కావడానికి దళిత ప్రజా సంఘాల జేఏసీ ముందుంటుందన్నారు. గత నాలుగున్నర సంవత్సరాల నుంచి కుల సంఘ భవనాల నిర్మాణం ఎప్పుడు జరుగుతుందని ఎదురు చూస్తున్న ప్రజలతో అన్ని వర్గాల ప్రజలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కుల సంఘ భవనాల నిర్మాణంలో ఏ రాజకీయ పార్టీ ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోకూడదని సూచించారు. వాస్తవ విషయాలు ప్రజలకు తెలియజేయడం కోసం దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వంలో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ కోట డేవిడ్, అందె రవి, తడుగుల విజయ్, శోభన్‌బాబు, బోయిని నారాయణ, శ్రీకాంత్, యాకుబ్, నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రణయ్‌దీప్

బీఎన్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి

నర్సంపేట : భీమిరెడ్డి నర్సింహారెడ్డి పోరాట చరిత్రను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని ఎంసీపీఐ(యు) కేంద్ర కమిటీ సభ్యుడు గోనె కుమారస్వామి అన్నారు. ఈ మేరకు భీమిరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతి సభను పట్టణంలోని ఓంకార్ భవన్‌లో మంగళవారం డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. బీఎన్‌రెడ్డి భూస్వామ్య కుటుంబంలో జన్మించినప్పటికి నాటి బానిస వ్యవస్థను, పేదరికంలో అలమటిస్తున్న ప్రజల దీనావస్థను చూసి చలించి తనకు ఉన్న వంద ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచి భూ పోరాటాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి కొమురయ్య, కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, జిల్లా, డివిజన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



నర్సంపేట: మాట్లాడుతున్న గోనె కుమారస్వామి

చెన్నారావుపేట : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు భీమిరెడ్డి నర్సింహారెడ్డి వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంసీపీఐ(యు) మండల నాయకుడు జన్ను రమేష్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మొగ్రి శ్రీను, మొగిళి వెంకట్‌రెడ్డి, జన్ను సాంబయ్య, కళ, అచ్చానాయక్ ఉన్నారు.

పైసా వసూల్!

కు.ని ఆపరేషన్ల కోసం డబ్బులు వసూలు చేస్తున్న ఆశవర్కర్లు

వర్ధన్నపేట: వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ (కు.ని) ఆపరేషన్ చేసేందుకు ఆశవర్కర్లు రూ.10 వేలు వసూలు చేస్తున్నట్లు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి.. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ప్రైవేట్ ఆస్పత్రిలో చేయించుకుంటే రూ.25 వేల నుంచి రూ.30 వేల వరకు ఖర్చవుతుందని, రూ.10 వేలు ఇస్తే తామే ప్రభుత్వ ఆస్పత్రిలో చేయిస్తామని ఆశవర్కర్లతో పాటు మరికొంత మంది ప్రైవేట్ వ్యక్తులు దందా సాగిస్తున్నారని తెలిసింది. వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి రాయపర్తి పీహెచ్‌సీ పరిధిలోని ఆశవర్కర్లు తొర్రూరు, మొరిపిరాల పరిసర గ్రామాలకు చెందిన ముగ్గురు మహిళల నుంచి రూ.10 వేలు ఇస్తేనే కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయిస్తామని తెలపడంతో బాధిత మహిళలు ఆశవర్కర్లకు రూ.10 వేల చొప్పున ఇచ్చారు. ఇందులోని ఓ బాధితురాలు సమీపంలోనే ఉన్న ఆత్మ డైరెక్టర్ పాక సుజాత వద్దకు వెళ్లి ఆశవర్కర్ తమ వద్ద నుంచి రూ.10 వేలు తీసుకుని ఆపరేషన్ చేయించారని వాపోయింది. సుజాత వెంటనే ఆస్పత్రి వైద్యుల వద్దకు వెళ్లి ఈ విషయం వారి దృష్టికి తీసుకురావడంతో వైద్యులు ఆశవర్కర్లను మందలించారు. దీంతో ఆశవర్కర్లు సుజాత ఇంటికెళ్లి నానా హంగామా చేశారు. నోటికాడి బుక్కను చెడగొడతావా? అంటూ వాగ్వాదానికి దిగారు. ఈ విషయమై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నర్సింహస్వామిని వివరణ కోరగా డబ్బులు తీసుకున్న విషయం తమకు ఆలస్యంగా తెలిసిందని, బాధ్యులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.

నాసిరకంగా నిర్మిస్తే చర్యలు తప్పవు

నర్సంపేట రూరల్ : రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని పంచాయతీ రాజ్ డీఈ ఇజ్జగిరి అన్నారు. నర్సంపేట మండలంలోని మహేశ్వరం క్రాస్ రోడ్డు నుంచి కోనాపురం వరకు రోడ్డు నిర్మిస్తున్నారు. కాగా కాంట్రాక్టర్ పనులను నాసిరకంగా నిర్మిస్తున్నారని, పలువురు ఆరోపణ చేయడంతో మంగళవారం పనులను పరిశీలించారు. కంకర రోడ్డు క్యూరింగ్ చేయలేదని, రోడ్డు మొత్తం నాసిరకంగా నిర్మిస్తున్నారని, ఇలా చేసే సంబంధిత కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పంచాయతీ రాజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులను పరిశీలిస్తున్న డీఈ ఇజ్జగిరి

పేదలకు కనీస సౌకర్యాలు కరువు

నర్సంపేట : రాష్ట్ర ప్రభుత్వం పేదలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని బీజేపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని 15వ వార్డులో మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి నల్లా కనెక్షన్ అని వేల కోట్లు ఖర్చు పెట్టి మిషన్ భగీరథ పథకాన్ని ప్రవేశపెట్టిన నియోజకవర్గంలోని మిషన్ భగీరథ నీరు అందడం లేదన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ధ్యేయంగా..

- ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఖానాపురం : రైతుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంతో పాటు బుధరావుపేట, ధర్మరావుపేట గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పాకాల ఆయకట్టు విస్తీర్ణం పెరిగిందని, పలు కారణాలతో ప్రాజెక్ట్‌లు ఆగాయని, పాకాలకు గోదావరి జలాల తరలింపు ప్రాజెక్ట్ మాత్రం పూర్తి చేశామన్నారు. పాకాల ఆయకట్టు కింద రెండో పంటకు నీరందించే ప్రక్రియలో ప్రతిపక్ష పార్టీలు ప్రశ్నించే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్నారు. ధాన్యం కొనుగోళ్ల ఓపీఎంఎస్(ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మేనేజ్‌మెంట్ సిస్టం) ద్వారానే రైతులకు చెల్లింపులు ఉంటాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న విధానంతో దేశంలోని 18 రాష్ట్రాల్లో ఓపీఎంఎస్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, వెంకటనర్సయ్య, వెంకట్‌రెడ్డి, వేజేళ్ల కిషన్‌రావు, నాగార్జున్‌రెడ్డి, వేణు, డైరెక్టర్‌లు, సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పెద్ది తదితరులు

విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకోవాలి

నర్సంపేట : విద్యార్థులు లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించుకోవాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సిద్దార్థ డిగ్రీ, పీజీ కళాశాలలో మంగళవారం నిర్వహించిన ఫ్రెషర్స్ డేకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆకాంక్షలు, భవిష్యత్‌ను ప్రతిబింబేలా కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, కాకతీయ కళాశాల ప్రిన్సిపాల్ మాధవరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లు అందించాలని వినతి

దుగ్గొండి : గ్రామంలోని దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించాలని కోరుతూ మండలంలోని తిమ్మంపేట సర్పంచ్ మోడెం విద్యాసాగర్ రాష్ట్ర దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో వినతిపత్రం అందించారు. గ్రామంలో పలువురు దివ్యాంగులు ఉన్నారని వారికి ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు, డిగ్రీ పూర్తి చేసిన వారికి ల్యాప్‌టాప్‌లు, త్రీవీలర్ స్కూటర్‌లు అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

పట్టా పాస్ పుస్తకాన్ని రద్దు చేయాలని..

నల్లబెల్లి : మండలంలోని శనిగరం శివారు దంటకుంటకు ప్రాంతంలోని తన భూమిని రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై మాలోత్ రాంనాథ్ అక్రమంగా పొందిన పట్టా పాస్ పుస్తకాన్ని రద్దు చేయాలని మంగళవారం బిల్ నాయక్ తండాకు చెందిన రిటైర్డ్ ఎంఈఓ మాలోత్ దేవా అన్నారు. ఈ మేరకు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారుల సూచనల మేరకు తన భూమిని సర్వే చేయించినట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

వరంగల్ (పర్వతగిరి) : మండలంలోని దేవీలాల్‌తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ తల్లి, నారాయణపురం బీఆర్ఎస్ కార్యకర్త గడ్డం నరహరి తల్లి, రోళ్లకల్ గ్రామానికి చెందిన కొంద్రాతి యాకయ్య ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి రమేష్ మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం రావూరు గ్రామానికి చెందిన బండి ఎల్లగౌడ్ ఇటీవల తాటిచెట్టుపై నుంచి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

సంగెం : మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ చిట్టిమళ్ల వినోద్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నుంచి ఆర్థిక సాయం అందించారు. వినోద్ గుండెపోటుతో గత మార్చిలో మృతి చెందాడు. మంగళవారం ఆయన ఫొటోకు పూలమాలలు వేసి ఫొటోగ్రాఫర్లు నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు జి.లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి పి.దయాకర్, కోశాధికారి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సురిబాబు, శ్యామ్, కుమార్ ఉన్నారు.